ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet Edition
మంగళవారం 12 నవంబరు 2024 www.prajaaswaramdaily.com 4 pm

## తీర్పు రిజర్వు

**ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్**

హైదరాబాద్ : ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు పూర్తయ్యాయి. గత తీర్పు రిజర్వ్ చేసింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హతపై షెడ్యూల్ ఖరారు చేయాలని గతంలో సింగిల్ బెంచ్ తీర్పు ఇవ్వడం తెలిసిందే. ఈ తీర్పును డివిజన్ బెంచ్‌లో అసెంబ్లీ కార్యదర్శి సవాల్ చేశారు.



## వ్యక్తిగత కారణాలతోనే విద్యార్థిని ఆత్మహత్య

నిర్మల్: వ్యక్తిగత కారణాలతోనే బాసర ట్రిపుల్ ఐటీ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందని కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. సూసైడ్ నోట్ దొరికిందన్నారు. మృతురాలి కుటుంబ సభ్యులకు ట్రిపుల్ ఐటీ అధికారులు అండగా ఉంటారని తెలిపారు. విచారణ పూర్తయ్యేవరకు ఎలాంటి వ్యాఖ్యలు చేయొద్దు అని చెప్పారు.

## మిస్ టీన్ యూనివర్స్‌గా తృష్ణా రే



ప్రపంచం : ఈ ఏడాది మిస్ టీన్ యూనివర్స్ కిరీటాన్ని భారత్‌కు చెందిన తృష్ణా రే దక్కిం చుకున్నారు. ఇటీవల దక్షిణాఫ్రికాలోని క్లింబరీ వేదికగా ఈ పోటీలు జరిగాయి. ఇందులో పెరూ, దక్షిణాఫ్రికా, బ్రెజిల్, కెన్యా, పోర్చుగల్, నమీబియా, నెదర్లాండ్స్‌తో సహా వివిధ దేశాలకు చెందిన మోడళ్లు పాల్గొన్నారు. వీరందరినీ వెనక్కినెట్టి మిస్ టీన్ యూనివర్స్ కిరీటాన్ని 19 ఏళ్ల తృష్ణా రే సొంతం చేసుకు న్నారు. పెరూకు చెందిన అన్నే థోర్సెన్, నమీబియాకు చెందిన ప్రెషియస్ ఆండ్రీలు రెండు, మూడు స్థానాల్లో నిలిచారు.

## ఏఐ సిటీ



**మంత్రి శ్రీధర్‌బాబు**

- నాలుగైదు నెలల్లో నిర్మిస్తాం
- పెట్టుబడులకు హైదరాబాద్ అనుకూలం
- త్వరలో ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ కంపెనీలు
- ఎంఎస్ఎంఈలకు కూడా ప్రోత్సాహం
- ఐటీ ఎగుమతులు 12 శాతం
- వచ్చే 5 ఏళ్లలో 20 శాతమే లక్ష్యం

హైదరాబాద్: ఏఐ రంగానికి పెద్దపీట వేస్తున్నామని, మరో నాలుగైదు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మి స్తామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. గ్లోబల్ లాజిక్ సాఫ్ట్‌వేర్ నూతన కార్యాలయాన్ని ప్రారం భించిన అనంతరం ఆయన మాట్లాడారు. అన్ని రకాల పెట్టుబడులకు హైదరాబాద్ అనుకూలం అని అన్నారు. గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లు హైదరాబాద్‌లో నెలకొల్పుతున్నారన్నారు. పెట్టుబడి దారులకు ప్రభుత్వం తగిన తోడ్పాటునందిస్తోం దన్నారు. బహుళజాతి కంపెనీలే కాకుండా ఎంఎస్ఎంఈలకూ ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 12 శాతానికి చేరా యన్నారు. వచ్చే ఐదేళ్లలో 20 శాతానికి ఐటీ ఎగుమ తులను పెంచేలా ప్రణాళిక రూపొందించామన్నారు.. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతలో నైపుణ్యాలు పెంపొం దిస్తున్నాం. మలేసియాలోని తెలుగువాళ్లు హైద రాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారు" అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## భరోసా ఇవ్వాలి

**ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్**

**కలెక్టర్, సిబ్బందిపై జరిగిన దాడికి నిరసన**

పెద్దపల్లి: రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యాన్ని కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవా లని ట్రెస్సా జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్ట రేట్ ప్రాంగణంలో జిల్లా రెవెన్యూ సిబ్బంది, వికారాబాద్ జిల్లాలో రెవెన్యూ సిబ్బంది, కలెక్టర్ పై జరిగిన దాడికి నిర సనగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి వేణు రెవెన్యూ సిబ్బంది నిరసన కార్యక్రమంలో పాల్గొని వారికి సంఘీభావం ప్రకటిం చారు. ట్రెస్సా జిల్లా కమిటీ తరపున కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ట్రెస్సా జిల్లా అధ్యక్షులు డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. వికారాబాద్ ఘటన చాలా దురదృష్టకరమని, అధికా రులపై దాడులు చేయడం, ప్రజలకు రెవెన్యూ సిబ్బంది అనేక రకాలుగా అందించే సేవలను విస్మరిస్తూ, పూర్తి అవగాహన రాహిత్యంతో భౌతిక దాడులు దిగడం దుర్మార్గమని అన్నారు. దాడి చేసిన వారిపై కఠినంగా శిక్షించా లని, రెవెన్యూ సిబ్బందికి ఆత్మస్థైర్యం కల్పించాలని, అవసరమైన భద్రత కల్పిం చాలని అన్నారు. భవిష్యత్తులో భూసేక రణ కోసం వెళ్లే రెవెన్యూ సిబ్బందికి భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ట్రెస్సా అధ్యక్షులు వకీల్, పెద్దపల్లి జనరల్ సెక్రెటరీ మహేష్, పెద్ద ఎత్తున రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

## కేసులెందుకు?



**కలెక్టర్ దాడి జరగలేదన్నారు..**

**బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి**

హైదరాబాద్ : కాంగ్రెస్ ను అసహ్యించుకుం టున్నారని బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి అన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఆగ్రహం ఉందన్నారు. కొడంగల్ లో ప్రజల ఆగ్రహం స్పష్టమైందన్నారు. కొడంగల్ లో ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్నారన్నారు. దాడి జరగలేదని కలెక్టరే ప్రకటించారని అన్నారు. కానీ కేసులు ఎందుకు పెడుతున్నారని ప్రశ్నించారు.

## ఆవేదనతోనే గ్రామస్తుల దాడి

**కులగణనలో 75 ప్రశ్నలు అవసరమా?**

**యాప్ రూపొందిస్తే సరిపోదా?**

**సీపీఐ రాష్ట్ర కార్యదర్శి నారాయణ**



హైదరాబాద్ : రాజకీయాల్లో దుష్ట సంస్కృతిని ప్రధాని మోదీ తీసుకొ చ్చారని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. మహారాష్ట్ర, ఝార్ఖండ్ అసెంబ్లీ ఎన్ని కలను ఆయన ప్రతిష్ఠాత్మకంగా తీసు కున్నారని చెప్పారు. ఆ రెండు రాష్ట్రాల్లో గెలిస్తే జమిలి ఎన్నికల దిశగా వెళ్లాలని మోదీ చూస్తున్నారన్నారు. ఆ ఎన్నికలు ఫెడరల్ వ్యవస్థకు విరుద్ధమని చెప్పారు. మఖ్దూం భవన్‌లో నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మహారాష్ట్రలో కూటమి పొత్తులో భాగంగా ఒక స్థానంలో పోటీ చేస్తున్నామని.. ఝార్ఖండ్‌లో ఒంటరిగా బరిలో నిలి చామని నారాయణ తెలిపారు. తెలం గాణలో కులగణనపై నారాయణ స్పందించారు. దీనిద్వారా రాజ కీయంగా, ఆర్థికంగా వెనుకబడిన వారిని ప్రోత్సహించవచ్చని.. కానీ దీనికి 75 ప్రశ్నలు అవసరమా? అని ప్రశ్నించారు. యాప్ రూపొందిస్తే ఎవరి ఫామ్ వాళ్లే పూర్తి చేస్తారన్నారు. వ్యక్తిగత ఆస్తులు, అప్పులు, బ్యాంకు లావాదేవీలు ప్రభుత్వానికి ఎందు కన్నారు. వివాదం కాకుండా కులగణన సులభతరం చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లాలో కలెక్టర్, అధికా రులపై గ్రామస్తులు ఆవేదనతో దాడి చేశారని.. తమ భూములు పోతాయనే ఆవేదనతో వారు అధికారులను అడ్డుకున్నారన్నారు.

## ఉత్తరాఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

**ట్రక్కును ఢీకొన్న కారు..**

**ఆరుగురు విద్యార్థులు మృతి**



డెహ్రాడూన్: ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రక్కును కారు ఢీకొన్న ఘటనలో ఆరుగురు విద్యార్థులు మృతిచెందారు. తెల్లవారు జామున రెండు గంటలకు ఓఎన్జీసీ కూడలి వద్ద ప్రమాదం జరిగింది. కారులో ఏడుగురు విద్యార్థులు ఉన్నట్లు తెలిసింది. . గునీత్(19), కామాక్షి(20), నవ్య గోయల్(23), రిషబ్ జైన్(24), కునాల్ కుకేజా(23), అతుల్ అగర్వాల్(24) స్పాట్‌లోనే ప్రాణాలు వదిలారు. ఒక విద్యార్థి మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. చికిత్స నిమిత్తం అతన్ని ఆస్పత్రికి తరలించారు. విద్యా ర్థులంతా ఓ ప్రైవేటు కాలేజీలో చదువుతున్నారు. భీకరంగా ట్రక్కు ఢీకొనడంతో.. ఇన్నోవా ముక్కలైంది. కారును కట్ చేసి మృతదేహాలను వెలికి తీయాల్సి వచ్చింది. ట్రక్కు డ్రైవర్ అక్కడ నుంచి తప్పించు కున్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు అక్కడకు వచ్చి మృతదేహాలను వెలికితీశారు. డూన్ ఆస్పత్రికి విద్యార్థుల మృతదేహాలను పంపారు. గాయపడ్డ విద్యార్థిని మహంత్ ఇంద్రేశ్ ఆస్పత్రికి తీసు కెళ్లారు. మృతిచెందిన వారిలో ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన విద్యార్థులు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. గాయపడ్డ వ్యక్తి సిద్దేశ్ అగర్వాల్ మాత్రం డెహ్రాడూన్ వాసిగా చెందినట్లు గుర్తించారు.

## దాడిని ప్రోత్సహించింది బీఆర్ఎస్



**పార్టీ కార్యకర్తలను రెచ్చగొట్టింది కేటీఆరే**

**ఇలాంటి చర్యలు హేయం**

**ఎంపీ చామల**

హైదరాబాద్: కలెక్టర్, ఆర్డీవో స్థాయి అధికా రులపై దాడులు దురదృష్టకరమని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వికా రాబాద్ దాడి ఘటనను ఆయన ఖండించారు. మంచి పనులు చేస్తున్న ప్రభుత్వాన్ని అడ్డుకునే యత్నం చేస్తున్నారని విపక్షాలపై మండి పడ్డారు. దాడిని ప్రోత్సహించిన వారంతా బీఆర్ఎస్ కార్యకర్తలుగా గుర్తించినట్లు వెల్ల డించారు. కేటీఆర్.. తమ కార్యకర్తలను రెచ్చగొట్టి భూసేకరణ ప్రక్రియను ఆపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి చర్యలతో ఆయన ఏం సందేశం ఇవ్వా లనుకున్నారని ప్రశ్నించారు. అధికారులపై దాడికి పాల్పడ్డ కారకులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

## పంతాలకు పోవద్దని చెప్పా..



**బీజేపీ ఎంపీ డీకే అరుణ**

వికారాబాద్: ఫార్మాసిటీ విషయంలో పంతాలకు పోవద్దని గతంలోనే సీఎం రేవంత్‌రెడ్డికి సూచించినట్లు బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. పట్టా భూముల జోలికి వెళ్లొద్దని హెచ్చ రించినట్లు గుర్తు చేశారు. ఈ మేరకు వికారాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. "ఫార్మాసిటీ మాకొద్దని గతంలో రైతులు ధర్నా చేశారు. రైతులకు మద్దతుగా నేను ధర్నాకు వెళ్లినప్పుడు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చారు. ప్రాణాలు పోయినా సరే.. ఫార్మాసిటీ ఏర్పాటును అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో ఏవైనా పరిశ్రమలు పెట్టుకోమని రైతులు చెప్పారు. భూములు పోతే జీవనాధారాన్ని కోల్పోతామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత ప్యాకేజీ ఇచ్చినా.. భూములు ఇవ్వబోమని ఆనాడే తేల్చి చెప్పారు" అని డీకే అరుణ తెలిపారు.